**<u>పత్రికా ప్రకటన</u>** **<u>తేది.06.09.2017.</u>**

## కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలో తలుపులు తెరచి ఉన్న ఇంటిలో దొంగతనానికి పాల్పడుతున్న నిందితుని అరెస్టు

**అతని వద్దనుండి రూ.13 వేల విలువ చేసే సెల్‌ఫోన్ మరియు నగదు స్వాధీనం**

ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టిసారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు సిసిఎస్ పోలీసులు అనుమానిత వ్యక్తులపై గట్టి నిఘాను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ది.06.09.2017న సి.సి.యస్. పోలీసులకు అందిన సమాచారం మేరకు విజయవాడ సిటీ, పండిట్ నెహ్రూ బస్టాండ్ వద్దగల, గంగోత్రి హోటల్ వద్ద అనుమానాస్పదంగా సెల్‌ఫోన్ విక్రఇస్తున్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది.

విచారణలో నిందితుడు కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధిలో ఫైర్‌స్టేషన్ దగ్గరలో తలుపులు తెలిచిఉన్న ఇంటిలోకి ప్రవేశించి ఆ ఇంటిలోని రూ.20 వేల నగదు మరియు వివా సెల్‌ఫోన్ దొంగిలించినట్లు వెల్లడి కావడంతో ఆ నిందితున్ని అరెస్ట్ చేసి అతని వద్దనుండి సుమారు 13వేల విలువచేసె సెల్‌ఫోన్ మరియు 7వేల నగదును స్వాధీనం చేసుకోవడం జరిగింది.

విచారణలో విజయవాడ, కృష్ణలంక, ఫైర్‌స్టేషన్ ఏరియాకు చెందిన క్రిష్టోఫర్ సన్నీ (25 సం॥) చిన్నతనంలోనే తన తల్లిదండ్రులు చనిపోవడంతో నవజీవన్ బాలభవన్ హాస్టల్‌లో పెరిగి మైనార్టి తీరిన తరువాత హాస్టల్ నుండి బయటకు వచ్చి హోటల్స్ నందు పనిచేస్తు చెడువ్యసనాలకు అలవాటు పడి తను సంపాదించి సంపాదన సరిపోకా తేలికగా డబ్బు సంపాదించాలని నిర్ణయించుకుని తను ఉంటున్న కృష్ణలంక ఏరియాలో తలుపులు తెలిచిఉన్న ఇంటిలోకి ప్రవేశించి ఆ ఇంటిలోని రూ.20 వేల నగదు మరియు వివా సెల్‌ఫోన్ దొంగిలించినట్లు వెల్లడి కావడంతో ఆ నిందితున్ని అరెస్ట్‌చేయడం జరిగిది

ఈ నేపథ్యంలో ది.06.09.2017న సి.సి.యస్. పోలీస్‌వారికి అందిన సమాచారం మేరకు విజయవాడ సిటీ, పండిట్ నెహ్రూ బస్టాండ్ వద్దగల, గంగోత్రి హోటల్ వద్ద అనుమానాస్పదంగా ఉన్న క్రిష్టోఫర్ సన్నీ (25 సం॥) అరెస్ట్ చేసి, అతని వద్దనుండి సుమారు 13వేల విలువచేసె సెల్‌ఫోన్ మరియు 7వేల నగదును స్వాధీనం చేసుకోవడం జరిగింది.

-- xx --